RNI.NO.APTEL/2023/87681

# పబ్లిక్ రూల్

తెలుగు వార్తా దినపత్రిక

అనకాపల్లి | సంపుటి 02 | సంచిక 254 | 06 ఫిబ్రవరి 2025 | వెల -1 | పేజీలు -8





## ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అస్వస్థత



అమరావతి

ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనారోగ్యానికి గురయ్యారు. ఆయన వైరల్ ఫీవర్‌తోపాటు స్పాండిలైటిస్‌తో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం నాటి రాష్ట్ర క్యాబినెట్ సమావేశానికి పవన్ కళ్యాణ్ హాజరు కాలేకపోచ్చని అధికారులు భావిస్తున్నారు. పవన్ కళ్యాణ్ అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న జనసైనికులు, 2

# కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ తో మంత్రి నారా లోకేశ్ భేటీ

### ఢిల్లీలోని మంత్రి రాజ్ నాథ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన లోకేశ్

### ఏపీలో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని కోరిన మంత్రి



ఢిల్లీ

అప్పుల్లో మునిగిన ఏపీకి కేంద్రం అన్ని విధాల సహకరిస్తూ ఆక్సిజన్ అందిస్తోందని వ్యాఖ్య

కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. 2

## క్యాన్సర్ బాధితుడికి మంత్రి నారా లోకేశ్ సాయం

### బాధితుడి ట్వీట్ కు స్పందించిన మంత్రి

### బాధిత కుటుంబాన్ని తన టీమ్ సంప్రదించిందని జవాబు

### సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.3 లక్షలకు ఎల్వోసీ మంజూరు




## మోదీకి 'జై' కొట్టిన ఢిల్లీ ఓటర్లు..

## బీజేపీదే విజయం అంటున్న మెజార్టీ ఎగ్జిట్ పోల్స్!

### ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్

### బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందంటున్న ఎగ్జిట్ పోల్స్

### బీజేపీకి 51 నుంచి 60 సీట్లు రావచ్చని పీపుల్స్ పల్స్ అంచనా




ఢిల్లీ

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఎన్నికల ఫలితాలు ఎలా ఉండొచ్చనే అంచనాలను ఎగ్జిట్ పోల్స్ 2

## వాహనశ్రేణిలోని డ్రైవర్ మృతిపై సీఎం చంద్రబాబు సంతాపం

### సీఎం వాహనశ్రేణిలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తోన్న ఎండీ అమీన్ బాబు గుండెపోటుతో మృతి

### సీఎం కాన్వాయ్‌లోని వాహనశ్రేణిలో డ్రైవర్‌గా సుదీర్ఘకాలంగా అమీన్ బాబు విధులు

### అమీన్ బాబు మృతిపట్ల విచారం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

### అతని కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ

అమరావతి

సీఎం చంద్రబాబు వాహనశ్రేణిలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తోన్న ఎండీ అమీన్ బాబు గుండెపోటుతో మరణించారు. అమీన్ బాబు మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంతాపం వ్యక్తం చేశారు. సీఎం 2




## తిరుమలలో అన్యమత ఉద్యోగస్తులపై టీటీడీ సంచలన నిర్ణయం

### 18 మంది టీటీడీ ఉద్యోగులపై బదిలీ వేటు

### ఆధ్యాత్మిక క్షేత్రంలో అన్యమత ప్రచారంపై టీటీడీ చైర్మన్ సీరియస్

### వివిధ విభాగాల్లో 300 మంది అన్యమత ఉద్యోగులు

తిరుమల 2

## ప్రయాగ్ రాజ్ లో ప్రధాని మోదీ.

### త్రివేణి సంగమంలో పుణ్యస్నానం.

ప్రయాగ్ రాజ్

ప్రధాని నరేంద్ర మోదీ మహాకుంభ్ మేళాలో పాల్గొన్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. ఉదయం ప్రయాగ్ రాజ్ కు చేరుకున్న ప్రధాని.. 2




## భారత్ చేరుకున్న వలసదారుల విమానం

### అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ సర్కార్

### చట్టవిరుద్ధంగా దేశంలో ఉంటున్న భారతీయులను వెనక్కి పంపిన అమెరికా

### 205 మంది భారతీయులతో టెక్సాస్ నుంచి అమృత్‌సర్ చేరుకున్న విమానం

అమెరికా

అగ్రరాజ్యం అమెరికాలో కొత్తగా ఏర్పాటైన డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతోంది. అక్రమ వలసదారులపై మొదటి నుంచి కఠినంగా ఉంటున్న ట్రంప్.. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి వారి గుర్తింపు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేశారు. 2



# కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ తో మంత్రి నారా లోకేశ్ భేటీ

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఏపీలో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని కోరారు.

డిఫెన్స్ రంగం పరికరాల తయారీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు వస్తున్న నేపథ్యంలో కొన్ని యూనిట్లు ఏపీకి వచ్చేలా సహకరించాలన్నారు. గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా తయారుచేసిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పట్టాలు ఎక్కిస్తున్నామని తెలిపారు. కేంద్రం అందించిన సహకారంతో రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పురోగతి, పోలవరం పనులు సాగుతున్న తీరును రాజ్ నాథ్ కు తెలియజేశారు.

ఇక గత పాలకుల అనాలోచిత విధానాలతో రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో మునిగిన రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం ఆక్సిజన్ అందిస్తోందంటూ ఏపీ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఏపీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని మంత్రి లోకేశ్ చెప్పారు.

కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, ఎంపీలు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితుడికి మంత్రి నారా లోకేశ్ సాయం

అమరావతి

క్యాన్సర్ చికిత్సకు సాయం చేయాలంటూ ఓ బాధితుడి కుటుంబం పెట్టిన ట్వీట్ కు మంత్రి నారా లోకేశ్ వెంటనే స్పందించారు. అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. అప్పటికప్పుడు సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.3 లక్షలకు ఎల్వోసీ మంజూరు చేశారు. బాధితుడి కుటుంబంతో తన టీమ్ మాట్లాడి వివరాలు సేకరించిందని చెప్పారు. దీంతో క్యాన్సర్ చికిత్సకు అయ్యే ఖర్చును ప్రభుత్వం తరఫున భరించాలని నిర్ణయించామని తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.

గుంటూరు జిల్లా ధర్మకోటకు చెందిన గార్లపాటి బ్రహ్మయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్య పరీక్షల్లో ఆయన క్యాన్సర్ బారిన పడినట్లు తేలింది. చికిత్సకు సుమారు రూ.5 లక్షల వరకు అవుతుందని వైద్యులు తెలిపారు. బ్రహ్మయ్య కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో ఆయన కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేశ్ ను సాయం కోరారు. ట్విట్టర్ లో వివరాలు పోస్టు చేస్తూ ఆదుకోవాలంటూ మంత్రి నారా లోకేశ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ ట్వీట్ కు స్పందించిన మంత్రి.. తన టీమ్ ఫోన్ చేస్తుందని చెప్పారు. బాధితుడి వివరాలు తెలుసుకున్న తర్వాత సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఎల్వోసీ జారీ చేశారు. కాగా, అడిగిన వెంటనే స్పందించిన మంత్రి నారా లోకేశ్ కు బ్రహ్మయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# వాహనశ్రేణిలోని డ్రైవర్ మృతిపై సీఎం చంద్రబాబు సంతాపం

కాన్వాయ్‌లోని వాహనశ్రేణిలో డ్రైవర్‌గా సుదీర్ఘకాలంగా అమీన్ బాబు విధులు నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రి గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తెల్లవారుజామున అమీన్ మృతి చెందారు.

విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు.. డ్రైవర్ అమీన్ బాబు మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వ పరంగా అమీన్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

## తిరుమలలో అన్యమత ఉద్యోగస్తులపై టీటీడీ సంచలన నిర్ణయం

తిరుమల కొండపై అన్యమత ప్రచారం, టీటీడీలో అన్యమత ఉద్యోగస్తుల విషయంలో చైర్మన్ బీఆర్ నాయుడు సీరియస్ గా స్పందించారు. టీటీడీ సంస్థలలో అన్యమత ఉద్యోగులపై బదిలీ వేటు వేశారు. టీటీడీ మహిళ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్, టీటీడీ అనుబంధ విద్యాసంస్థల్లోని లెక్చరర్లు, వసతి గృహ వార్డెన్లు, తదితరులు మొత్తం 18 మందిని బదిలీ చేశారు.

ఇటీవల తిరుమలలో మాంసాహారం దొరకడం వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే. టీటీడీలో ఉన్నత స్థాయిలో అన్యమతాలకు చెందిన వారు ఉన్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కొండపై మాంసాహారం, గంజాయి, మద్యం దొరుకుతున్నాయని, దీనివల్ల తిరుమల క్షేత్రం పవిత్రత దెబ్బతింటోందని, అన్యమత ప్రచారం చాపకింద నీరులా విస్తరిస్తోందని భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. టీటీడీలో సంస్కరణలు మొదలు పెట్టింది. అన్యమత ప్రచారం చేస్తూ తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తున్న వారిని గుర్తించి 69 మందితో కూడిన ఓ జాబితాను టీటీడీ రూపొందించింది. వీరిలో టీటీడీ ఉద్యోగులతో పాటు రిటైర్ అయిన ఉద్యోగులు కూడా వున్నట్టు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు గుర్తించారు. దీంతో ఉద్యోగులను బదిలీ చేయాలని నిర్ణయించారు. కాగా, టీటీడీలో ప్రస్తుతం మరో 300 మంది అన్యమతస్తులు వివిధ విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్నట్లుగా సమాచారం.

## అసంఘటిత రంగ కార్మికులందరినీ ఇ-శ్రమ్ పోర్టల్లో రిజిష్టర్ చేయించండి

## కోటి 50 లక్షల మందిని చేర్చాలని లక్ష్యం కాగా ఇప్పటికే 81 లక్షలు రిజిష్టర్

**-ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**

అమరావతి,

రాష్ట్రంలో అంసఘటిత రంగంలో పనిచేసే కార్మికులందరినీ ఇ-శ్రమ్ పోర్టల్లో రిజిష్టర్ చేయించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు.ఈమేరకు బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఇ-శ్రమ్ పోర్టల్ కు సంబంధించి రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోటి 50 లక్షల మందిని ఇ-శ్రమ్ పోర్టల్లో రిజిష్టర్ చేయించాలని లక్ష్యం కాగా ఇప్పటికే 81 లక్షల 52 వేల మందిని రిజిష్టర్ చేశారని మిగతా వారిని కూడా వేగవంతంగా రిజిష్టర్ చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. దేశంలో ఇ-శ్రమ్ పోర్టల్ ఇంటిగ్రేషన్ చేసిన రాష్ట్రాల్లో ఎపి మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఇ-శ్రమ్ పోర్టల్లో రిజిస్ట్రేషన్ కు జిల్లాల వారీగా,శాఖల వారీగా లక్ష్యాలు నిర్ధేశించాలని,జిల్లా కలక్టర్ నేతృత్వంలోని జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీల సమావేశాలు నిర్వహించి త్వరితగతిని రిజిష్టర్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అంతేగాక ఇ-శ్రమ్ పోర్టల్లో రిజిష్టర్ కావడం వల్ల కలిగే ప్రయోజనాలపై అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికుల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కార్మిక తదితర శాఖల అధికారులను సిఎస్ విజయానంద్ ఆదేశించారు. దేశంలో అధిక శాతం మంది భవన నిర్మాణం వంటి అసంఘటిత రంగాల్లో పని చేస్తున్నారని వీరికి పిఎఫ్,ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు ఉండవని అంతేగాక వృద్ధాప్యంలో ఎదురయ్యే ఆర్ధిక సవాళ్లను అధికగమించేందుకు అలాంటి శ్రమ జీవుల భవిష్యత్ భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకమే ఇ-శ్రమ్ పోర్టల్ అని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు. కేవలం ఇన్యూరెన్స్ మాత్రమే కాకుండా వారి పిల్లలకు ఉచిత సైకిళ్లు,పనిముట్లు,కుట్టు మిషన్లు వంటి ఇతర ఆర్ధిక సహాయాలు ఈ పథకం కింద అందుకోవచ్చని తెలిపారు.కార్మిక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ పథకంలో చేరేందుకు 16 నుంచి 59 ఏళ్ల వయస్సున్న వ్యక్తులు అర్హులేనని చెప్పారు.ఇ-శ్రమ్ పోర్టల్‌లో చేరిన కార్మికులు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (%ామీద్%) కింద రూ.2 లక్షల వరకు బీమా ప్రయోజనం పొందుతారని బీమా కోసం ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.కార్మికుడు ప్రమాదంలో మరణిస్తే 2లక్షల రూ.ల బీమా లభిస్తుందని లేదా పూర్తిగా అంగవైకల్యం చెందితే పాక్షిక వైకల్యానికి రూ.1 లక్ష బీమా లభిస్తుందని సిఎస్ విజయానంద్ తెలిపారు. ఈసమావేశంలో రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇ-శ్రమ్ పోర్టల్ గురుంచి వివరిస్తూ అసంఘటిత రంగంలో పని చేసే అనగా వలస కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు,చిన్న చిన్న వ్యాపారాలు చేసేవారు తదితరులంతా ఈపోర్టల్ రో రిజిష్టర్ కావచ్చని అన్నారు.నేడు 90 శాతం మంది కార్మికులు అసంఘటిత రంగంలోనే పనిచేస్తున్నారని చెప్పారు.జిల్లాలు,సెక్టార్ల వారీగా అసంఘటిత కార్మికుల డేటా అందుబాటులో ఉందని ఆడేటాను ఉపయోగించుకుని ఇ-శ్రమ్ పోర్టల్లో నమోదుకు చర్యలు తీసుకోవాలన చెప్పారు.ఇ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవడానికి, మొబైల్ నంబర్ ఆధార్ కార్డ్‌కి లింక్ చేసిన ఆధార్ కార్డు,నామినీ ఆధార్ కార్డు,బ్యాంకు ఖాతా పత్రం అవసరమని అన్నారు. ఈసమావేశంలో కార్మిక ఉపాధి కల్పన శాఖ అదనపు కార్యదర్శి గంధం చంద్రుడు, ఆశాఖ కమీషనర్ శేషగిరి బాబు,మెప్మా ఎండి తేజ్ భరత్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అస్వస్థత

అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నారు. పవన్ కళ్యాణ్ బాధపడుతున్న స్పాండిలైటిస్ వ్యాధి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

స్పాండిలైటిస్ అంటే ఏమిటి?

జీవనవిధానంలో మార్పుల వల్ల స్పాండిలైటిస్ సమస్య వస్తుంది. మెడలో వెన్నెముక భాగంలో డిస్కుల మధ్య నరాలు ఉంటాయి. ఈ నరాల మధ్య ఎక్కువ ఒత్తిడి పడటం వల్ల, నరాలు ఒత్తుకోవటం వల్ల మెడనొప్పి, నడుం నొప్పి వస్తుంటుంది. తీవ్రమైన మెడనొప్పితో పాటు తల తిరగడం, తూలి పడిపోతున్నామనే భావన కలుగుతుంది. అంతేకాకుండా వాంతులు రావడం, వికారంగా అనిపించడం, మానసికంగా దిగులుగా ఉంటుంది.

ఈ వ్యాధి ఎక్కువ ముదిరితే చేతికి సంబంధించిన కండరాలు కృశించి పోయే అవకాశం ఉంది. దీనివల్ల రక్తసరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. చేతుల్లో స్పర్శ తగ్గడం, ఆందోళన పడటం, బలహీనంగా ఉండటం, తరచూ తలనొప్పితో బాధపడటం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. క్రమంగా జీవన్మరణ సమస్యగా కూడా మారవచ్చు.

# మోదీకి 'జై' కొట్టిన ఢిల్లీ ఓటర్లు..

వెల్లడిస్తున్నాయి. ఎన్నికల్లో ప్రజలు బీజేపీకే పట్టం కట్టబోతున్నారని మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేస్తున్నాయి. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కాబోతోందని చెపుతున్నాయి. ఏయే సంస్థల ఎగ్జిట్ పోల్స్ ఎలా ఉన్నాయో చూద్దాం.

పీపుల్స్ పల్స్ – కొడిమో అంచనాలు:
బీజేపీ : 51 – 60
ఆప్ : 10 – 19
కాంగ్రెస్ : 0

చాణక్య స్ట్రాటజీస్:
బీజేపీ : 39 – 44
ఆప్ : 25 – 28
కాంగ్రెస్ : 2 – 3

పీపుల్స్ ఇన్ సైట్:
బీజేపీ : 40 – 44
ఆప్ : 25 – 29
కాంగ్రెస్ : 01

రిపబ్లిక్ పీమార్క్:
బీజేపీ : 39 – 49
ఆప్ : 21 – 31
కాంగ్రెస్ : 01

# ప్రయాగ్ రాజ్ లో ప్రధాని మోదీ.

యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తో కలిసి త్రివేణి సంగమానికి వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో సంగం ఘాట్ కు చేరుకున్నారు. ఆ సమయంలో ప్రధానమంత్రి మహాకుంభమేళా ప్రాంతం గురించి సీఎం యోగి నుంచి సమాచారాన్ని తెలుసుకున్నారు. ఆ తర్వాత సంగం ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ చేతిలో రుద్రాక్ష జపమాల పట్టుకుని మంత్రాలు జపిస్తూ సంగమంలో స్నానం ఆచరించారు.

# భారత్ చేరుకున్న వలసదారుల విమానం

ఈ క్రమంలో కొంతమంది భారతీయులను కూడా వెనక్కి పంపిన సంగతి తెలిసిందే. సరైన ధ్రువపత్రాలు లేకుండా, చట్టవిరుద్ధంగా తమ దేశంలోకి అడుగుపెట్టిన భారత పౌరులను ప్రత్యేక విమానంలో స్వదేశానికి పంపింది. దాంతో 205 మంది భారతీయులతో టెక్సాస్ నుంచి బయల్దేరిన అమెరికా సైనిక విమానం సీ-17 ఈరోజు మధ్యాహ్నం అమృత్‌సర్‌లోని ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయింది.

కాగా, ప్రత్యేక విమానంలో స్వదేశానికి వచ్చిన వారంతా పంజాబ్, దాని చుట్టుపక్కల రాష్ట్రాలకు చెందినవారని సమాచారం. అవసరమైన సోదాల అనంతరం వారిని విమానాశ్రయం నుంచి బయటకు పంపనున్నట్లు తెలుస్తోంది. ఇక రానున్న రోజుల్లో మరిన్ని విమానాలు అమెరికా నుంచి భారత్‌కు రానున్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు.

ఇదిలాఉంటే... యూఎస్ హోంలాండ్ అధికారుల గణాంకాల ప్రకారం 20,407 మంది ఇండియన్స్ వద్ద సరైన ధ్రువపత్రాలు లేనట్లు తేలింది. వీరిలో 17,940 మందిని వెనక్కి పంపేందుకు తుది ఉత్తర్వులు జారీ చేశారు. 2,467 మంది ఈఆర్ఓ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రిమూవల్ ఆపరేషన్స్) నిర్బంధంలో ఉన్నారు. మొదటి విడతలో భాగంగా 205 మందిని వెనక్కి పంపించారు.

# సిఎస్ ను మర్యాద పూర్వకంగా కలిసిన డిజిపి హరీశ్ కుమార్ గుప్త



అమరావతి

రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ హరీశ్ కుమార్ గుప్త బుధవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో గుప్త సిఎస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.




# హెటిరో డ్రగ్స్ ప్రమాద క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం



అనకాపల్లి జిల్లా నక్కపల్లి( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

అనకాపల్లి జిల్లా నక్కపల్లి హెటిరో డ్రగ్స్ కంపెనీ హెచ్%-%7, 8 బ్లాక్‌లో వాషవాయువులు లీకైన ఘటనలో 12 మంది కార్మికులు అస్వస్థకు గురయ్యారు. విశాఖపట్నం కేర్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల్కెన కట్టా వీరబాబు, జి.సుబ్రహ్మణ్యం, గౌరినాయుడులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, సిఐటియు జిల్లా నాయకులు పి.మణిలు పరామర్శించి కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని, హెటిరో డ్రగ్స్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లోకనాథం మాట్లాడుతూ ఫార్మా పరిశ్రమల్లో కార్మికుల ప్రాణాలను యాజమాన్యాలు గాలికి వదిలేస్తున్నాయి. భద్రతా ప్రమాణాలు పాటించడంలో ఫార్మా కంపెనీలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. కార్మికులకు పని ప్రదేశాల్లో భద్రత లేకుండా పోతుంది. లాభాలే పరమావదిగా యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయి తప్ప కార్మికుల ప్రాణాలు పట్టించుకోవడంలేదు. గతంలో ఈ పరిశ్రమలో ప్రమాదాలు సంభవించి కార్మికులు మరిణించిన ఘటనలు కూడా వున్నాయి. అప్పుడే చట్టపరమైన చర్యలు తీసుకొని వుంటే ఈ ప్రమాదం సంభవించేదికాదు. రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యాల పట్ల ఉదాసీనంగా వుండడం వల్లే తరుచూ ఈ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు మంత్రులు, అధికారులు పర్యటనలు చేసి హడావడి చేస్తున్నారు తప్ప వాటిని అరికట్టే చర్యలు చేపట్టడంలేదు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్స్ డిపార్టుమెంట్ నిరంతరం పర్యవేక్షణ, సేఫ్టీ ఆడిట్ నిర్వహణలు సక్రమంగా చేయకపోవడం వలనే ప్రమాదాలు జరుగుతున్నాయి. జిల్లాలోని ఫార్మా పరిశ్రమల్లో వరసగా ప్రమాదాలు, విషవాయులు లీకేజీలు జరుగుతున్నా వాటిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందుతుంది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం స్పందించి ప్రమాదానికి కారణమైన హెటిరో యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రజలకు రహదారి భద్రత మరియు ప్రమాదాల పట్ల అవగాహన, ఆచరణతోనే నియంత్రణ సాధ్యం

## :అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్






అనకాపల్లి,( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

రహదారి భద్రత ప్రమాణాలు పట్ల అవగాహన, ఆచరణతోనే జిల్లాలో రహదారి ప్రమాదాలను నియంత్రించ వచ్చునని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మీడియా సమావేశం లో తెలిపారు. రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా రహదారి భద్రతకు ప్రాధాన్యత కల్పించి, భద్రత చర్యలు చేపట్టాలని, ప్రజలకు రహదారి భద్రత పట్ల అవగాహన కల్పించాలని అధికారులను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశించారు. జిల్లాలో జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు రహదారి భద్రత మాసోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా రహదారి ప్రమాదాలను నియంత్రించుటకు రహదారి భద్రత పట్ల ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించే విధంగా చూడాలని, సెల్ ఫోన్లు మాట్లాడుతూ డ్రైవింగు చేయకుండా చూడాలని, హెల్మెట్ ధరించడం వలన కలిగే ప్రయోజనాలను మరియు ప్రమాదాలు జరిగినచో స్వల్ప
గాయాలతో ఎలా ప్రాణాలతో సురక్షితంగా భయటపడవచ్చునో ద్విచక్ర వాహనదారులకు వివరించాలన్నారు. హెల్మెట్స్ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో గాలి, దుమ్ము నుండి రక్షించడంతోపాటు, సురక్షిత ప్రయాణాన్ని అందిస్తాయన్నారు. ఊహించని ప్రమాదాల నుండి ప్రాణాల రక్షణకు హెల్మెట్ ధారణ అనివార్యం అన్నారు. కావున, ప్రతీ వాహనదారుడు ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో నాణ్యత కలిగిన హెల్మెట్ లను ధరించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అధికారులను ఆదేశించారు. ప్రతీ రోజూ విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, వాహన తనిఖీలు చేపట్టి, ప్రజలకు, వాహనదారులకు రహదారి భద్రత, మోటారు వాహన చట్టం గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాలను నియంత్రించుటలో భాగంగా డ్రంక్ %డ% డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. డ్రంక్ డ్రైవ్ చేసిన వారిపై కఠినంగా వ్యవహరించి, కేసులు నమోదు చేయాలన్నారు. ప్రజలకు రహదారి ప్రమాదాల పట్ల అవగాహన కల్పిస్తూనే, మరో వైపు ఎం.వి. నిబంధలు ఉల్లంఘించిన
వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ప్రమాదాల నియంత్రణలో భాగంగా ఇప్పటికే ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద రహదారి ప్రమాదాలు జరగకుండా బ్లాక్ స్పాట్స్ కు ఇరువైపుల కాషనరీ బోర్డులను ఏర్పాటు చేయడం, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్టాపర్లు, డ్రమ్ములు ఏర్పాటు చేసి, రాత్రి సమయాల్లో వాహనదారులకు
కనిపించే విధంగా వాటిపై రేడియం స్టిక్కర్లు అతికించాలని అధికారులను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశించారు. 2024వ సం.,లో హెల్మెట్స్ ధరించని వారిపై 67,054, డ్రంక్ అండ్ డ్రైవ్ 4,388, ఓపెన్ డ్రింకింగ్ 12,318 మందిపై ఎం.వి.చలానాలను విధించామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు.
అనకాపల్లి.

# కశింకోట గౌరీ పరమేశ్వరుల మహోత్సవం పోస్టర్ ను ఆవిష్కరించిన ఎంఎల్ఏ కొణతాల రామకృష్ణ



అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ఈ నెల 8వ తేదీన జరగబోయే కశింకోట గౌరీ పరమేశ్వరుల మహోత్సవం పోస్టర్ను మాజీ మంత్రి,ఎంఎల్ఏ కొణతాల రామకృష్ణ ఆవిష్కరించారు. అనకాపల్లి మండలం రాజుపాలెం శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే కొణతల రామకృష్ణ, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఇంచార్జ్ భీమన శెట్టి రామ్ కి లు కలిసి కసింకోట గౌరీ పరమేశ్వరుల ఉత్సవ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో ఉత్సవ కమిటీ చైర్మన్ మరియు మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపి,బుదిరెడ్డి చిన్న,నర్సింగ్ రావు,కాండ్రేగుల సతీష్,వేగి వెంకటరావు,కోయిలాడ నాగు తదితరులు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# న్యూఢిల్లీ బైబిలు భవన్ లో ఘనంగా ఢిల్లీ బైబిల్ ఇనిస్ట్యూట్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

న్యూఢిల్లీ ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

రాజధానిలోని మొట్టమొదటి క్రైస్తవ సంస్థలలో ఒకటైన ఢిల్లీ బైబిల్ ఇన్స్టిట్యూట్,





( డి బి ఐ)1954 సంవత్సరంలో, సెంట్రల్ న్యూఢిల్లీలోని ప్రారంభమైంది
.70 సంవత్సరాల చరిత్రను పురస్కరించుకొని ప్లాటినం జూబ్లీ వేడుకలు 05-07 ఫిబ్రవరి, బైబిల్ భవన్లో ఘనంగా జరుగుతున్న ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము నుంచి కొంతమంది దైవజనులను న్యూఢిల్లీ ఆహ్వానించడం జరిగింది. వీరిలో ముఖ్యంగా నిస్సి మినిస్ట్రీస్ అధినేత రెవరెండ్. బిషప్ టైటస్ గొర్లె కాశీపురం అనకాపల్లి జిల్లా దైవజనులు పాల్గొనడం మరియు ఐజాక్ షా ఢిల్లీ బైబిల్ ఇన్స్టిట్యూట్ యొక్క జాతీయ డైరెక్టర్/ప్రెసిడెంట్
బైబిల్ భవన్ కలిసి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రపంచంలో ఉన్న గొప్ప దైవజనులు అనేకమైన దేశాల నుంచి ఈ యొక్క సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్నారు ఇటువంటి గొప్ప అవకాశం టైటస్ గొర్లె చాలా సంతోషమని క్రైస్తవ నాయకులు ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారు.

# జగన్మోహన్ రెడ్డిని కలిసిన కరణం ధర్మ శ్రీ..

అనకాపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మంగళవారం తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో వైసిపి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం ధర్మ శ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. దుస్సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు జగన్ ధర్మశ్రీ తో సమావేశమయ్యారు. అనకాపల్లి పార్లమెంట్ వైసిపి ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అనకాపల్లి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశాన్ని రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేసి విజయవంతం చేసినందుకు జగన్మోహన్ రెడ్డి ధర్మశ్రీని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే చోడవరం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్తగా గుడివాడ అమర్నాథ్ ను అక్కడి పార్టీ నేతలు, కార్యకర్తలకు పరిచయం చేసి చోడవరంలో కూడా సమావేశాన్ని విజయవంతం చేయడంలో ధర్మశ్రీ కృషికి జగన్మోహన్ రెడ్డి నుంచి అభినందనలు లభించాయి. ఈ విషయాన్ని ధర్మ శ్రీ స్వయంగా మీడియాకు చరవాణి ద్వారా వివరించారు. రానున్న ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకునే దిశగా అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త లతో కలిసి విశేషంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ధర్మశ్రీ కి జగన్మోహన్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ జగన్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# ఈనెల 7న ప్రారంభం కానున్న మదర్ నెస్ ఆసుపత్రి

## తల్లీ బిడ్డల సమగ్ర ఆరోగ్యం, సంతానోత్పత్తి మదర్ నెస్ లక్ష్యం

## గ్రామీణ ప్రజలకు ఆధునిక వైద్యం అందించడమే లక్ష్యం

## వైద్యులు వంశీ శివరామరాజు, మానస శ్రావ్యలు.

భీమవరం:: ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

భీమవరం పట్టణంలో జెపి రోడ్డులోని పాత బిజెపి కార్యాలయం ఎదురుగా రంగరాజు ఎలైట్లో ఈనెల 7వ తేదీన సమగ్ర సంతాన ఉత్పత్తి తల్లి మరియు పిల్లల ఆసుపత్రి'మదర్ నెస్' ఆసుపత్రిని ప్రారంభిస్తున్నామని, మదర్ నెస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్, చిన్న పిల్లల , నవజాత శిశువుల సీనియర్ వైద్య నిపుణులు డాక్టర్ వి .వంశీ శివరామరాజు వెల్లడించారు. బుధవారం మదర్ నెస్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గర్భం ధరించిన దగ్గర నుండి ప్రసవం జరగడం శిశువులు ఆరోగ్యంగా పెరగడం వరకు కూడా అవసరమైన ఆధునిక వైద్యం అందుబాటులోకి తీసుకొని రావాలని మదర్ నెస్ ఆసుపత్రి భీమవరంలో ప్రారంభిస్తున్నామన్నారు. సంతాన ఉత్పత్తి, ప్రసూతి, స్త్రీ వైద్యుల ప్రత్యేక విభాగం శిశువులు నవజాత శిశువుల ప్రత్యేక విభాగం తమ ఆసుపత్రిలో ఉన్న అన్నారు ప్రజల జీవనశైలి వాతావరణ పర్యావరణ కారణాల వలన నిర్దిష్ట కాలం పూర్తి కాకుండా జన్మించే నవజాత శిశువుల సంరక్షణ వారి అవయవాలు ఆరోగ్యంగా అభివృద్ధి చెందడానికి అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు.. గతంలో నెలలో నిండకుండా ఏడు నెలలకే జన్మించిన పిల్లలను కాపాడడం రక్షించడం కష్టంగా ఉండేదని నేడు భారతదేశంలో 24 వారాలు నిండిన నవజాత శిశువులను కూడా కాపాడే రక్షించే పునర్జనమనిచ్చే సౌకర్యాలు, సురక్షిత ప్రసవాలు ,సాధారణ ప్రసవాలు, నొప్పిలేని ప్రసవాలు, లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు,హిస్టరోస్కోపిక్ పరీక్షలు శస్త్ర చికిత్సలు చేసే శిక్షణ పొందిన వైద్యులు తమ ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చారన్నారు . వంధ్యత్వం (సంతాన లేమి) ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోందని, తమ ఆసుపత్రిలో జాతీయ స్థాయిలో సంతాన సాఫల్యత ను అందించడము తమ లక్ష్యమని అన్నారు. సంస్థ ఫౌండర్ డైరెక్టర్ వైద్య విద్యలో గోల్డ్ మెడలిస్ట్ గైనకాలజిస్ట్, ఫెర్టిలిటీ వైద్య నిపుణులు, వ్యవస్థాపక నిర్వాహకులలో ఒకరైన డాక్టర్ కె మానస శ్రావ్య మాట్లాడుతూ సంతానలేమి సమస్యలను అందరూ తెలుసుకోలేకపోతున్నారన్నారు. వివిధ రకాల ఒత్తిడిలతో సంతానం కోసం నగరాలకు తరలి వెళ్ళి కొన్ని నెలలపాటు ఉండవలసిన పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు.. అటువంటి ఇబ్బందులు లేకుండా భీమవరం



చుట్టుపక్కల వారికి సంతాన సాఫల్యం పై అవగాహన కలిగించడం సంతాన సాఫల్యం అందించడానికి అన్ని రకాల వైద్య సేవలను తమ ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకువచ్చమన్నారు.పసి ప్రాణాలు రక్షణే మా ధ్యేయమని, శిశుమరణాలు అరికట్టాలనే లక్ష్యంతో ఈ సంకల్పం తీసుకున్నామని, సామాన్యులకు సైతం కార్పొరేట్ వైద్యం అందించేందుకు మా వైద్య బృందం ఆలోచన చేసిందన్నారు. తొలిసారిగా ఈ ఆధునిక వైద్యం భీమవరంలో అందుబాటులోకి తీసుకొని వస్తున్నామని, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో వైద్య సేవలు అందించాలంటే చాలా వ్యయప్రయాసలతో కూడినదేనని, అయినప్పటికీ ఇక్కడ ప్రజలకు అటువంటి వైద్య సేవలు అందితేనే ప్రాణం నిలబెట్టిన వారం అవుతామని, మదర్ నెస్ ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యం మా లక్ష్యమని, ఆ దిశగానే ఆసుపత్రి ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామన్నారు. సామాన్య కుటుంబాలకు కూడా ఆధునిక చికిత్సలు అందించాలని భావించి పెద్దల ఆశీస్సులతో దేశ, విదేశాల్లో మహా నగరాల్లో వైద్యం అందించే వైద్యులను భీమవరం ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తున్నామన్నారు మా ఆసుపత్రిలో ప్రసూతి గైనకాలజీ సేవలు, ఫెర్టిలిటీ సేవలు, నవజాత శిశువులు చిన్న పిల్లలు వైద్య సేవలు, ఎన్ఐసియు సేవలు, ఎయిర్ హేండ్లింగ్ తో కూడిన ఐసోలేషన్ యూనిట్ లు 24/7 ఆసుపత్రిలో ఎమర్జెన్సీ వైద్య సేవలు అంబులెన్సు సర్వీస్ ఉంటుందని అన్నారు. సమావేశంలో సీనియర్ పీడియాట్రిషన్ కన్సల్టెంట్ డాక్టర్ పివి చైతన్య వర్మ, కో ఫౌండర్ అండ్ డైరెక్టర్ రేడియాలజీ డాక్టర్ వి దుర్గామౌనిక, గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీమాధురీ బట్టు, కో ఫౌండర్ అండ్ డైరెక్టర్ డాక్టర్ పి .వంశీ కృష్ణంరాజు, పిల్లల, నవజాత శిశువుల వైద్యులు పంచల సందీప్, పిల్లల నవజాత శిశువుల వైద్యులు గోకుల్ నాథ్ తదితరులు మాట్లాడారు.

# నిరుద్యోగ సమస్య పరిష్కార దిశగా పనిచేస్తా

## ఎమ్మెల్సీ అభ్యర్థి విష్ణు వర్ఖుల శ్రీనివాస్

తాడేపల్లిగూడెం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



నిరుద్యోగ సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తానని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి విష్ణువర్ఖుల శ్రీనివాస్ స్పష్టం చేశారు. పెదతాడేపల్లి లోని గాయత్రి బ్రాహ్మణ కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టభద్రుల గొంతు పెద్దల సభలో వినిపించే విధంగా కృషి చేస్తానన్నారు. కోస్టల్ కారిడార్ అభివృద్ధి చెందుతున్న ఆశించిన మేరకు కనిపించడం లేదు. ఉభయగోదావరి చైతన్యవంతమైన పట్టభద్రులు ఉన్నారు. వారికి అవసరమైన ఆకాశాలు కల్పించడానికి కృషి చేస్తాను. పరిశ్రమలకు ప్రోత్సాహకాలం కల్పిస్తాను. గత ప్రభుత్వం వచ్చిన సమయంలో తొలి దశలో మాత్రమే ఇన్సెంటు విడుదల చేశారు. తరువాత నాలుగు సంవత్సరాలలో ఇన్సెంటు మాట ఎత్తనే లేదు. పరిశ్రమల ప్రోత్సాహాలు అందిస్తే అవి నిలదొక్కుకోవడం తోపాటు మరిన్ని కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇంకా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తానన్నారు. తాను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదని స్వతంత్ర అభ్యర్థిని తెలిపారు. నిరుద్యోగ సమస్య పరిష్కరించే దిశగా అడుగులు వేస్తానన్నారు. తన విజయానికి పుట్టబద్ధులంతా సహకరించాలని, పాత్రికేయులు తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ సమావేశంలో బుద్ధవరపు వెంకట సుబ్బారావు, విష్ణు వర్ఖుల సత్యవతి తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ఉన్న యువత క్రీడల్లో రాణించాలి

## జిల్లా కలెక్టర్ నాగరాణి.

భీమవరం :( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



:యువత క్రీడలలో రాణించి జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.జనవరి 27 నుంచి 30వ వరకు రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ లో నిర్వహించిన ఎస్.బి.కె.ఎఫ్ 11వ జాతీయ ఆటల పోటీలలో షటిల్ బ్యాడ్మింటన్ విభాగంలో పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం గూట్లపాడు గ్రామానికి చెందిన రామాయణం దుర్గారావు గోల్డ్, కాంస్య మెడల్స్ ను సాధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని రామాయణం దుర్గారావు కలిసి షటిల్ బ్యాడ్మింటన్ లో డబుల్స్ విభాగంలో స్వర్ణం, సింగిల్స్ లో కాంస్య పతకాలు గెలుపొందిన వివరాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రామాయణం దుర్గారావును అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని పతకాలను గెలిచి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. దుర్గారావును స్ఫూర్తిగా తీసుకుని జిల్లాలోని యువత క్రీడలలో రాణించి దేశంలోనే జిల్లాను ముందంజలో ఉంచి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంలో దుర్గారావు తల్లిదండ్రులు రామాయణం పల్లారావు, సాయి లక్ష్మి పాల్గొన్నారు.

# మహిళలు ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలి

## జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి.

నరసాపురం:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

:హస్తకళలలో మహిళలు నైపుణ్యం పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం నరసాపురం మండలం రుస్తుంబాధలో హస్తకళల ఎగుమతి ప్రోత్సాహక సంస్థ ఈ పి సి హెచ్ అంతర్జాతీయ లేస్ ట్రెండ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆరు రోజులు పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం చివరి రోజున జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా శిక్షణ పొందిన సర్టిఫికెట్లను అందించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా హస్తకళల ఉత్పత్తులను తయారుచేసి మార్కెటింగ్ చేసే స్థాయికి మహిళలు ఎదగాలి అన్నారు చారిత్రాత్మక నేపధ్యం కలిగిన నరసాపురం లేసు అల్లికలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి భౌగోళిక సూచికను అందించడం జరిగిందన్నారు. ఈ గుర్తింపు ద్వారా అంతర్జాతీయ మార్కెట్లో నరసాపురం లేసుకు ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుతో స్థానికంగా తయారైన వస్తువులను దేశంలోనే విక్రయించుట ద్వారా మన ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతుందన్నారు. హస్తకళ లేసు ఉత్పత్తులను డిజిటల్ విధానంలో విక్రయించడం ద్వారా మార్కెట్ ఆకర్షించాలని అన్నారు. వృత్తి నైపుణ్యం శిక్షణ ద్వారా లేసు అల్లికలులో మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఉత్పత్తులను మార్కెట్ చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థిక స్వావలంబన దిశగా




ప్రోత్సహిస్తుందని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు వ్యాపార రంగాల్లో రాణించుటకు బ్యాంకర్లతో సంప్రదించి రుణ సదుపాయాలను కల్పించడం జరుగుతుందని చెప్పారు. నరసాపురం లేసు అల్లికలకు ఉన్న ప్రాముఖ్యతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలు గుర్తించాయన్నారు. ఇందుకు అనుగుణంగా ఈ రంగంలో ఉన్న 60వేల మంది మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వంతో పాటు అందిస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్ కన్వీనర్ కలవకొలను తులసిరావు, తాహసిల్దార్ టి.రాజరాజేశ్వరి, ఈ పి సిహె ఓచ్ సబ్ కమిటీ మెంబర్ కలవకొలను రామచంద్రుడు, కలవకొలను రాజీవ్ చంద్ర, అడ్డగళ్ల బాబు, ఎస్.రాజేష్, ఎంపానల్డ్ డిజైనర్ డి సి హెచ్, ఐ ఎల్ టి సి అసిస్టెంట్ మేనేజర్ చినిమిల్లి దివాకర్, ట్రైనర్స్, లేస్ అల్లికల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సహకరించాలి



హనుమాన్ జంక్షన్( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

కృష్ణాజిల్లా లోని రైతుల ధాన్యం ప్రభుత్వం వారు కొనుగోలు చేయుటలేదు. నానా కష్టాలు పడి ఎన్నో వ్యయప్రయాసల కోర్చి ధాన్యం పండించినా ఆర్.బి.కె. ల ద్వా గారా ధాన్యం కొనుగోలు చేయుట లేదు. ఎందుకని ప్రశ్నింగా మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయుటకు ముందుకు రావట్లేదు. అని చెప్పుచున్నారు. ఇంకా మమారు 50% ధాన్యం నూర్పిడి జరుగ వలసి యున్నది. అందువల్ల ప్రభుత్వం వారు వెంటనే తగు చర్యలు తీసుకొని ధాన్యం కొనుగోలు చేసిదర్శిలా రైతులకు రావలసిన సొమ్ము వెంటనే వారి ఖాతాలలో జమ చేసి రైతులను అధిక వడ్డీ భారం నుండి కాపాడవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడమైనది

# వైభవంగా జరిగిన మాజీ మంత్రి మాగంటి బాబు జన్మదినం

## ఆశాజ్యోతి 4 లక్షలు విరాళం అందించిన మాగంటి అభిమానులు

హనుమాన్ జంక్షన్ : ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

మనం సంపాదించిన దానిలో కొంత మొత్తం సేవా కార్యక్రమాలకు వినియోగించాలని లేకుంటే మానవ జన్మకు సార్థకత లేదని విశ్వ హిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ , ప్రముఖ పారిశ్రామిక వేత్త పుట్టగుంట సతీష్ కుమార్ అన్నారు. బుదవారం ఉదయం హనుమాన్ జంక్షన్ లోని ఆశాజ్యోతి హెండీ క్యాపెడ్ వెల్ఫేర్ సొసైటీ లో దివ్యాంగుల సమక్షంలో మాజీ మంత్రి , తెలుగు దేశం పార్టీ నాయకులు మాగంటి బాబు 65 వ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పుట్టగుంట సతీష్ కుమార్ మాట్లాడుతూ హనుమాన్ జంక్షన్ ఆశాజ్యోతి లో దివ్యాంగ పిల్లల మధ్య తన పుట్టినరోజు జరుపుకోవాలని అనుకోవటం హర్షించదగ్గ విషయం అని అన్నారు. ముందుగా మాగంటి బాబు, సతీమణి మాగంటి పద్మవల్లి దేవి , పుట్టగుంట సతీష్ కుమార్ ఆశాజ్యోతి లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తనకు పూల మాలలు బోకే లు అందించే వారికి ఆంక్షలు విధించారు. తనకు ఎవరు పూలమాల వేయాలన్న ముందుగా ఏర్పాటు చేసిన ఆశాజ్యోతి నిధికి ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. ఆ రూపేణా ఒక్క గంటలో 4 లక్షల రూపాయల నిధి ఏర్పడింది. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన మాగంటి బాబు అభిమానులు ఆయనను నిలువెత్తు పూల దండలతో, శాలువాలతో సన్మానించారు. దివ్యాంగా పిల్లలకు స్వయంగా అల్పాహారం తినిపించారు అందజేశారు. మధ్యాహ్నం విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశాజ్యోతి డైరెక్టర్ , సెక్రెటరీ మరీదు మాధవీ లత, వ్యవస్థాపకులు మరీదు వెంకటస్వామి, తెలుగు దేశం పార్టీ నాయకులు అక్కినేని చందు, కాపా శ్రీనివాసరావు,



నూతక్కి వేణు, వేమూరి శ్రీనివాసరావు, వడ్డి వాసవి, పావులూరి రామారావు, బెక్కం శ్రీనివాసరావు, గారపాటి రామసీత , గారపాటి భాస్కరరావు , రామ్ కుమార్ , రామ్ లక్ష్మణ్ , జన సేన నాయకులు గరికపాటి నాగేశ్వరరావు, విజయవాడకి చెందిన కాకార్ల శంకరరావు మాగంటి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆశా జ్యోతి కి లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. అలాగే నూజివీడు కు చెందిన కాపా శ్రీనివాసరావు 50,000 వేల రూపాయలు ప్రకటించగా గన్నవరం కు చెందిన చిట్టూరి ఛాయాదేవి 50.000 వేల రూపాయలు విరాళం ప్రకటించారు. ఇంకా ఈ కార్యక్రమంలో లయన్ నందిగ%శీ% స్వామి , లయన్ గోగినేని శ్రీధర్, లయన్ తాడి రంగారావు, లయన్ అట్లూరి శ్రీనివాసరావు , లయన్ లింగం స్వామి వెంకట్, లయన్ భూమా సంపత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశాజ్యోతి లోని దివ్యాంగులందరికి మాగంటి నూతన వస్త్రాలు అందించి స్వీట్స్, ఫ్రూట్స్ అందించారు.

# బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా బిఎస్ లేవన్స్ జట్టు

తాడేపల్లిగూడెం,( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం సూర్య బాక్స్ టోర్నమెంట్ లో బిఎస్ లెవెన్స్ జట్టు 22 పరుగులు తేడాతో పండు లెవన్స్ జట్టుపై గెలిచారు. ఈ టోర్నమెంట్ ప్రతి నెల నిర్వహిస్తున్నట్లు నిర్వాకుడు నాని తెలిపారు, బి ఎస్ జట్టు 52 చేయగా, పండు లేవన్స్ జట్టు 30పరుగులు చేసారు, ఈ టోర్నమెంట్లో విజేతగా నిలిచిన బిఎస్ లెవెన్ జట్టును, తాడేపల్లిగూడెం మున్సిపల్ చైర్మన్ మాజీ చైర్మన్ యోగ్గిన నాగబాబు అభినందించి అవార్డులను అందజేశారు,

# నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ మరియు మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఆక్వా ఇన్సూరెన్స్ పై రైతుల అవగాహన సదస్సు

కైకలూరు: ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ ఫిష్ ఫార్మర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ నంబూరు వెంకట రామరాజు మాజీ ప్రెసిడెంట్ ముదునూరు సీతారామరాజు ఈ సదస్సులో పాల్గొని సీనియర్ ఎగ్జిక్యూటివ్ సుష్మా మరియు జిల్లా మత్స్ శాఖ అధికారి కె ఎస్ వి నాగలింగాచార్యులు వీడి బ్యాంకు మేనేజర్ శ్రీ నీలాద్రి న్యూ ఇన్సూరెన్స్ స్పెషలిస్ట్ రాహుల్ సుజిత్ పాల్గొన్న ఆక్వారైతులకు అవగాహన కల్పించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి సహాయోజన పథకంలో భాగంగా ఆక్వా రైతులు తమ చెరువులను ఇన్సూరెన్స్ చేయించుకోవచ్చునని వారికి మొదటి ప్రోత్సాహకంగా హెక్టారుకు 25 వేల రూపాయలు పెంచకుండా ఒక్కొక్క రైతుకి నాలుగు ఎకరాలకు వరకు లక్ష రూపాయల వరకు గరిష్టంగా ఎస్సీ ఎస్టీ మహిళా రైతులకు 50 శాతం ప్రీమియంతో రాయితీ పొందవచ్చునని వివరించారు ఇన్సూరెన్స్ విషయమై ఐదు ఇన్సూరెన్స్ కంపెనీలు తమ వివేదానాలతో ముందుకు వచ్చారని రైతుల తమకు అనుకూలమైన కంపెనీ ద్వారా ఇన్సూరెన్స్ చేసుకోవచ్చని తెలియజేశారు ఆక్వారైతులందరూ విధిగా తమ చెరువులను అప్సాడ చట్టం ద్వారా లైసెన్స్ పొందాలని ఉప్పునీటి చెరువుల రైతులు పోస్టల్ ఆక్వా కల్చర్ అథారిటీ ద్వారా లైసెన్స్ పొందవలసి ఉంటుందని అంత నేషనల్ డిజిటల్ ప్లాట్ ఫారం విధానంలో ఆన్లైన్ నమోదయి పైన తెలిపిన సదుపాయాలను పొందవచ్చునని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారి కె ఎస్ వి




నాగలింగాచార్యులు అసిస్టెంట్ డైరెక్టర్ ఫిషరీస్ నరసయ్య మత్స్యశాఖ అభివృద్ధి సిహెచ్ గణపతి మరియు సిబ్బంది పాల్గొన్నారు ఇంకా ఆంధ్రప్రదేశ్ ఫిష్ ఫార్మర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నంబూరు వెంకటరామరాజు మాజీ ప్రెసిడెంట్ ముదునూరు సీతారామరాజు ప్రముఖ రైతు మరియు ఆక్వారైతులు పాల్గొన్నారు నీలాద్రి న్యూ ఇండియా ఇన్సూరెన్స్ స్పెషలిస్టులు రాహుల్ సుజిత్ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది

# శంకర్ ఫౌండేషన్ మెగా కంటి వైద్య శిబిరం.

కె. కోటపాడు: ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)

శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం కోటపాడు లో నిర్వహించారు. మాజీ సర్పంచ్ దోకల నరసింహమూర్తి ప్రారంభించిన ఈ కంటి వైద్య శిబిరం లో సుమారు 65 మంది రోగులు కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డిస్ట్రిక్ట్ ఇడ్ కోఆర్డినేటర్ పైల గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కంటి వైద్య శిబిరంలో 20 మంది రోగులు కంటి ఆపరేషన్లకు అర్హులుగా గుర్తించబడ్డారు. వీరిని క్యాంపు ఇన్చార్జ్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో



విశాఖలో గల శంకర్ ఫౌండేషన్ వారి కంటి వైద్య ఆసుపత్రికి తీసుకువెళ్లి ఆపరేషన్ నిర్వహిస్తామని డాక్టర్ హరి చందన, వైద్య సహాయకులు సునంద, హరిత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండారు నారాయణ పాత్రుడు, రెడ్డి అప్పారావు తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సదరంక్యాంప్ లో బోగస్ పింఛను దారుల ఏరివేత.





కె.కోటపాడు ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)

మండలంలో కొరువాడ , చౌడువాడ పి హెచ్ సి ల పరిధిలోని అంగవైకల్య పింఛన్లు అందుకుంటున్న వికలాంగులను వారి యొక్క ధ్రువపత్రాలు మరియు ప్రత్యక్షంగా పరిశీలన చేసే గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలు ఏమైనా ఉన్నాయేమోనని డాక్టర్ కిరణ్ కుమార్ తనిఖీ చేశారు. సుమారు 60 మంది వికలాంగు పింఛన్లు పొందుతున్న వారు ఉండగా వారిలో 59 మంది హాజరైనట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిత్ కోటపాడు ముప్పై పడకల ఆసుపత్రి ఇన్చార్జి డాక్టర్ శ్రీలక్ష్మి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గొంతెలమ్మ అమ్మవారి

## పండుగకు కంబాల శ్రీనివాసరావు 45 వేలు విరాళం

గోకవరం ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)

ప్రతి గ్రామంలో దళితుల ఆడపడుచు గొంతెలమ్మ అమ్మవారి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలోని ఈ నెల 7వ తేదీన నిర్వహిస్తున్న గొంతెలమ్మ అమ్మవారి పండుకకు కంబాల శ్రీనివాసరావు 45 వేల రూపాయలు విరాళాన్ని కమిటీ సభ్యులకు గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలోనే ఎర్రంపాలెం గ్రామంలోని గొంతెలమ్మ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకోవడం జరిగిందన్నారు. అప్పటినుంచి కూడా దళితుల ఆడపడుచు గొంతేలమ్మ అమ్మవారి ఆలయాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. మొట్టమొదటి సారిగా రంప ఎర్రంపాలెం గ్రామంలోని అమ్మవారి ఆలయానికి సేవ చేసే అదృష్టం కలిగిందన్నారు. ఈ అమ్మవారి పండుగను ఎంతో వైభవంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామడి అయ్యప్ప, ఇనకోటి



బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, ఉంగరాల మణిరత్నం, మందపాటి సతీష్, ఆలయ కమిటీ సభ్యులు బత్తిన రామకృష్ణ, కత్తుల వెంకటేశ్వరరావు, దళితులు తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల గెలుపే లక్ష్యం..జ్యోతుల నెహ్రూ

గోకవరం ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)

ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. గురువారం జగ్గంపేట పరిణయ ఫంక్షన్ హాల్లో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అధ్యక్షతన




పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు పెందుర్తి మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, ఉభయగోదావరి జిల్లాల పట్టబత్తుల ఎమ్మెల్సీ పే రాబత్తుల రాజశేఖర్, జగ్గంపేట నియోజకవర్గం జనసేన, బిజెపి ఇన్చార్జి లు తుమ్మలపల్లి రమేష్, దాట్ల కృష్ణ వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నిబద్ధతకు మారుపేరుగా, పార్టీకు విశేష సేవలు అందించిన విద్యావంతుడు, ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు గ్రామ గ్రామాన ఓటర్లతో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో సుమారు 6,500 ఓటర్లు ఉన్నారని, ప్రతి ఓటరును ప్రత్యక్షంగా కలిసి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం వివరించి ఓటు అడగాలని సూచించారు. నియోజకవర్గంలో ఉన్న 14 మంది బూత్ ఇన్చార్జిలను సమన్వయం చేసుకుంటూ కూటమి నాయకులు ముందుకెళ్లాలన్నారు. విద్యావంతులైన ఓటర్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర పురోభివృద్ధి కోసం చేస్తున్న సేవలను వివరించి ఓటు వేసేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో తెలుగుదేశం,, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో ఫుడ్ ఇన్స్పెక్టర్- మరియు సిబ్బంది

## రూ.1,09,000 స్వాధీనంవారి ఇళ్లల్లోనూ సోదాలు

## -ఎసిబి డిఎస్పి

ఏలూరు,( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)

నాణ్యతలేని సోడాలు తయారు చేస్తున్న ఊప్స్ గోలి సోడా కంపెనీ యజమాని నుంచి లంచం డిమాండ్ చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్ను, ఆమె సహాయకుడిని ఏలూరు అవినీతి నిరోధక శాఖ అధికారులు వల వేసి పట్టుకుని అరెస్టు చేశారు. ఏలూరు అవినీతి నిరోధక శాఖ డిఎస్పి వి.సుబ్బరాజు తెలిపిన వివరాల ప్రకారం%¨% ఏలూరు రూరల్ ప్రాంతంలో ఊప్స్ అనే పేరుతో కాట్లంపూడి గ్రామానికి చెందిన సాయి గోకుల్ గోలి సోడా కంపెనీ నిర్వహిస్తున్నాడు. అయితే సాయిగోకుల్కు ఏలూరు ఫుడ్ ఇన్స్పెక్టర్ దొండపూడి కావ్యరెడ్డి, ఆమె సహాయకుడు పుల్లారావులు ఫోన్ చేసి గోలి సోడా రసాయనాలు అధికంగా ఉన్నట్లు గుర్తించామని సమాచారం అందించారు. ఇందుకు రూ.25 వేలు లంచంగా ఇవ్వాలని వారు డిమాండ్ చేయగా అధికారికి రూ.20 వేలు, సహాయకుడికి రూ.రెండు వేలుగా ఒప్పందం చేసుకున్నారు. మంగళవారం ఆ నగదును ఇచ్చేందుకు ప్రణాళిక వేసుకున్నారు.కాని అధికారి ఆమె సహాయకుడు అందుబాటులో లేకపోవడంతో మంగళవారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో ఆ లంచం సొమ్మును కావ్యరెడ్డికి, పుల్లారావుకు గోకుల్ కార్యాలయంలో అందించాడు. అప్పటికే అక్కడ ఉన్న అవినీతి నిరోధక శాఖాధికారులు వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న రూ.22 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. వారు వినియోగిస్తున్న కారును కూడా తనిఖీ చేయగా రూ.87 వేలు ఉన్నట్లు గుర్తించారు. వారి



వద్ద నుంచి రూ.22 వేలు, కారులో రూ.87 వేలు మొత్తం రూ.1,09,000 స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా వారి ఇళ్లలో కూడా సోదాలు నిర్వహిస్తున్నామని ఎసిబి డిఎస్పి తెలిపారు. ఎవరైనా అధికారులు అవినీతికి పాల్పడితే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ దాడిలో ఏలూరు అవినీతి నిరోధక శాఖ డిఎస్పి వి.సుబ్బరాజు, సిఐలు ఎన్.బాలకృష్ణ, కె.శ్రీనివాస్, రాజమండ్రి అవినీతి నిరోధక శాఖ వాసు కృష్ణ పాల్గొన్నారు.

# జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కు 50వేలు విరాళం

## అందించిన పైల శ్రీనివాసరావు

గోకవరం( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)

టీడీపీ సీనియర్ నాయకులు పైల శ్రీనివాసరావు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కు 50,000 విరాళం అందజేశారు . ఈ మొత్తాన్ని ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల నవీన్ కు అందజేశారు. ఈ సందర్భంగా పైల శ్రీనివాస రావు మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తన వంతు సాయంగా 50



వేల రూపాయలు విరాళం అందించామన్నారు. నియోజవర్గంలో మెగా డిఎస్ సీ కోచింగ్ సెంటర్ పెట్టడం, నియోజవర్గం ఆడపిల్లల పెళ్లిళ్లకు 20,000 పెళ్లికానుక అందించడం, వరద బాధితులకు సహాయం, పాఠశాలలకు మౌలిక వసతుల వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ఫౌండేషన్ కు నా వంతుగా 50 వేలు విరాళం అందించానని అన్నారు. ఈ కార్యక్రమంలో చిటికెల పొండు, పల్లెల బాబి, కొండపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసిన పోలీసులు

## ప్రజల సహకారంతో దొంగతనాలను నివారిస్తాం

## జిల్లా ఎస్పీ ఆదాన్ నయీమ్ అస్మి.





ఆకివీడు:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ ఆదాన్ నయీమ్ అస్మి ఆదేశానుసారం భీమవరం డిఎస్పి ఆర్ జి జయ సూర్య పర్యవేక్షణలో ఆకివీడు సీఐ వి జగదీశ్వర్ రావు ఆకివీడు ఎస్సై ఎం శ్రీనివాసరావు ఆయన సిబ్బందితో కలిసి వరుస చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను ఆకివీడు పోలీసులు ప్రక్క ప్రణాళికతో వ్యవహరించి అరెస్టు చేసి వారి వద్ద నుండి 5 మోటార్ సైకిల్ 17 లక్షల 20 వేల రూపాయలు విలువ చేసే బంగార ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ ఆదాన్ నయీమ్ అస్మి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకివీడు మండలం చినకాపరం గ్రామానికి చెందిన భైరే వీరస్వామి ఐదు మోటార్ సైకిల్ దొంగతనం చేసి పోలీసుల నుండి తప్పించుకుని తిరుగుతుండగా ఈరోజు ఉదయం కాపవరం నుండి రామయ్య గూడెం వెళ్లే రోడ్డులో పొదల చాటున దాక్కున్న అతనిని ఆకివీడు పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని అతని వద్దనుండి 5 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలియజేశారు. ఉండి మండలం మహాదేవపట్నం గ్రామానికి చెందిన బలిశెట్టి వరలక్ష్మి పెదమిరం గ్రామంలోని సిల్వర్ రింగ్స్ విల్లాస్ లో పనిచేస్తూ ఇంటి యజమానులు హైదరాబాదు వెళ్లిన సమయంలో ఆ ఇంటిలో బంగారు ఆభరణాలను దొంగతనం చేసిందని యజమానులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమెను అరెస్టు చేయడం జరిగిందని ఆమె వద్ద నుండి బంగారు ఆభరణాలను స్వాధీనపరచుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇంటి యజమానులు ఇతర ప్రదేశాలకు వెళ్లే సమయంలో ఇంటి తాళాలు బయటకు కనబడకుండా వేసుకోవాలని దగ్గరలోని పోలీస్ స్టేషన్కు సమాచారము అందిస్తే సంబంధిత సిబ్బంది ఆ ఇంటిపై నిఘా పెట్టడం జరుగుతుందని ఆయన అన్నారు సాధ్యమైనంత వరకు ఇంటి యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. దొంగలను చాకచక్యంగా సహకరించిన సిబ్బందికి ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉండి ఎస్సై మహమ్మద్ నసీరుల్లా, కాళ్ల ఎస్సై శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై అధికారుల నిర్లక్ష్యంతో జరుగుతున్న ప్రమాదాలు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదు చేసిన తూతూ మంత్రంగా చర్యలు.

## సత్యనారాయణపురం సమీపంలో జాతీయ రహదారిపై ఇప్పటికీ గుంతలు అలాగే ఉన్నాయి.

## జాతీయ రహదారి అధికారులు చర్యలు తీసుకునేనా



దెందులూరు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

కూటమి ప్రభుత్వం ప్రజల అభివృద్ధి సంక్షేమానికి పనిచేస్తున్నప్పటికీ కొంతమంది అధికారుల నిర్లక్ష్యంగా జాతీయ రహదారిపై ఇప్పటికీ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని భీమడోలు మండలం గుండుగోలను గ్రామానికి చెందిన గ్రామ మాజీ ఉపసర్పంచ్. జనసేన కీలక నాయకులు పట్టాభి అభ్యుదయ సంఘం అధ్యక్షులు మామిళ్ళపల్లి కాశీ బాబు రాతపూర్వకంగా గత సంవత్సరం అక్టోబర్లో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. అయితే 16వ నెంబర్ జాతీయ రహదారి గుండుగోలనుండి దెందులూరు వచ్చే జాతీయ రహదారిలో సత్యనారాయణపురం సమీపంలో జాతీయ రహదారిపై పెద్ద గుంట ఏర్పడి ప్రమాదాలకు బారిన పడుతున్నారని జాతీయ రహదారి అధికారులు చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందించినప్పటికీ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా పనులు చేశారని ఇప్పటికీ కొన్నిచోట్ల గోతులు అలాగే పడి ఉన్నాయని అధికారులు వెంటనే స్పందించి జాతీయ రహదారిపై రోడ్డుమీద గుంతల వలన ప్రమాదాలు జరక్కుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అధికారులు స్పందించాలని ప్రముఖ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు జనసేన నాయకులు పట్టాభి అభ్యుదయ సంఘం అధ్యక్షులు మామిళ్ళపల్లి కాశీ బాబు కోరారు.

# అండర్ పాస్ సమస్య పరిష్కరించండి



దెందులూరు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

దెందులూరు అలుగులగూడెం మధ్య రైల్వే శాఖ నిర్మించిన అండర్పాస్ లో నీటి సమస్యను పరిష్కారం చేయాలని దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొటా రు ఆదిశేషు అన్నారు. మంగళవారం అండర్పాస్ ను ఆయన పరిశీలించారు. చిన్నారులు వృద్ధులు రైతులు మహిళలు పడుతున్న ఇబ్బందులకు రైల్వే ఉన్నతాధికారులు సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయన రైల్వే ఉన్నతాధికారులను కోరారు.

# జిల్లా అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ నాగరాణి.



భీమవరం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

జిల్లా అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలని సన్న,చిన్నకారు రైతులు, నిరుపేదలు,చిరు వ్యాపారులకు మొదటి ప్రాధాన్యను ఇవ్వాలి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి బ్యాంకర్లను కోరారు.బుధవారం జిల్లా కలెక్టరేటు పిజిఆర్ యస్ హాలులో బ్యాంకర్ల సమావేశాన్ని సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లా వార్షిక రుణ ప్రణాళికను రూ.24003 కోట్ల లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఇందుకు బ్యాంకర్లు రుణాలు మంజూరులో తమ వంతు సహకారాన్ని అందించి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ప్రాధాన్యత రంగాలకు రూ 20,473 కోట్లు రుణాలు లక్ష్యంగా నిర్ణయించగా వాటిలో తక్కువ కాలవ్యవధి వ్యవసాయ రుణాలకు రూ.8,899 కోట్లుకి గాను 5083 కోట్లు ఇప్పటివరకు మంజూరు చేసారని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ 4,235కోట్లుకి గాను రూ.2,960 కోట్లు మంజూరు చేసారని, వ్యవసాయ సాంకేతిక పరికరాలు తదితరాలకు రూ.1,019 కోట్లు నూరు శాతం మంజూరు చేసారని మిగతా లక్ష్యాలను మార్చిలోగా పూర్తి చేయాలన్నారు. ఎగుమతులతో కలిపి ఎం.ఎస్.ఎం.ఈ కి రూ.5,295 కోట్లు కి గాను రూ.4,183 కోట్లు మంజూరు చేసారని, ఇతర ప్రాధాన్యత రంగాలకు రూ.1,025 కోట్లుగా, అలాగే ప్రాధానేతరరంగాలకు రూ.3,530 కోట్ల రుణాలు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రుణాల మంజూరు లక్ష్య సాధనలో డిసెంబరు నెలా ఆఖరు నాటికి వివిధ వ్యవసాయ రుణాలు ఇప్పటివరకు ఖరీఫ్ మరియు రబి కి 23,000 మంది లబ్ధిదారులకు సిసిఆర్సి కార్డులు ద్వారా రూ.180 కోట్లు కౌలు రైతులకు రుణాలు మంజూరు చేశారని, ఇంకా ఎక్కువగా లక్ష్య సాధనకు బ్యాంకర్ల సహకరించాలని కోరారు. పిఎంఈజిపి పథకం కింద మిగిలిన పెండింగు లోన్స్ కూడా త్వరిత గతిన రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవలసిందిగా సూచించారు. 2025-26 రుణ ప్రణాళికలను ముందుగా సమగ్రంగా రూపొందించి, అన్ని వర్గాల ప్రజలు మెచ్చే విధంగా నూటికి నూరుశాతం లక్ష్యాలు సాధించేలా అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు.

# ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వుడా చైర్మన్ ప్రవీణ్ వేణుగోపాల్

తాడేపల్లిగూడెం, ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)




పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఉభయగోదావరి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల పరివేక్షణ ఇన్చార్జ్ గా వుడా చైర్మన్ ప్రవీణ్ వేణుగోపాల్ బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిని అయినా పేరా బత్తుల రాజశేఖర్ గెలుపు కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని కూటమి నాయకులకి కార్యకర్తలకి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వలవల బాబ్జి పాలూరి వెంకటేశ్వరరావు, పరిమి రవికుమార్, వాడపల్లి సుబ్బరాజు, ఏరుబండి సతీష్ ,పాల్గొన్నారు

# చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు పునరుద్ధరించాలి

## -పంచాయతీల మండల విస్తరణ అధికారి వెంకటేష్

తాడేపల్లిగూడెం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పునరుద్ధరించాలని మండల పంచాయతీల విస్తరణాధికారి ఎం వెంకటేష్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం మాధవరం మారంపల్లి గ్రామాల్లో బుధవారం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రాలలోని ప్లాస్టిక్ వ్యర్థాలు, తడి చెత్త పొడి చెత్త వేరు చేసే క్రమాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామంలోని సేకరించి నాయిడ పిట్ వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మారంపల్లి ఉప సర్పంచ్ సరిపల్లె పెద్ద కృష్ణంరాజు, కార్యదర్శులు ఫణికుమార్, అహ్మద్, శ్రీకృష్ణ, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# మద్యం షాపులకు దరఖాస్తుల గడువు పెంపు.

భీమవరం::( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



భీమవరం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కల్లుగీత కార్మికుల కోసం ఏర్పాటుచేసిన మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ తేదీ ఈనెల 5వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వారు గడువు తేదీని ఈనెల 8వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని భీమవరం ఎక్సైజ్ సీఐ బలరామరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో కానీ ఆన్లైన్లో కానీ దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలియజేశారు. ఈ దరఖాస్తులను 10వ తేదీ పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డ్రా తీయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. భీమవరం ఎక్సైజ్ పరిధిలో రెండు మద్యం దుకాణాలకు ఖాళీలు ఉన్నవని ఒకటి భీమవరం పట్టణ పరిధిలో రెండవది వీరవాసరం మండల పరిధిలో కేటాయించడం జరిగిందని ఆయన అన్నారు.

# సుమన్ సినిమా షూటింగ్ ప్రారంభం

దెందులూరు. ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఆర్ వి స్టూడియోస్ వారు వల్లభనేని సురేష్ చౌదరి డైరెక్టర్ ఓటిటి వేదిక ప్రదర్శించే సుమన్ సినిమా షూటింగ్ బుధవారం సోమవారం సెయింట్ జాన్స్ విద్యాసంస్థల్లో జరిగింది.



ఆర్ సి ఎం ఏలూరుపేరం వికార్ జనరల్ డాక్టర్ ఫాదర్ పి బాల స్వామి కొట్టారు.డైరెక్టర్ సురేష్ చౌదరి మాట్లాడుతూ మధుపల్లి తరుణ్ సాయి కథానాయకుడిగా నూతన తారాగణంతో సినిమా చిత్రీకరణ చేయడం జరుగుతుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మరో 20 రోజులు పాటు షూటింగ్ చేస్తామన్నారు. సినిమాకు సంబంధించి ప్రధాన ఘట్టమైన కోర్టు సీన్లను చిత్రీకరించమన్నారు. సహాయ డైరెక్టర్లు సత్యం వేణు సినిమా తారాగణం సాంకేతిక బృందం ఉన్నారు.

